
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
15 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :




# గోదావరి బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

❑ శ్రీపాద రింగ్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలి ❑సమీక్ష సమావేశంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

వార్తా మెయిన్ పేజీలో

## మంథనిలో 'సంఘటన్ శ్రీజన్ అభియాన్'..

**గోదావరిఖని, జనంసాక్షి :** మంథని నియోజకవర్గంలోని నరసింహ శివకిరణ్ గార్డెన్స్‌లో లోక్‌సభాపక్ష నేత రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌గౌడ్, తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు మంథని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ అధ్యక్షతన 'సంఘటన్ శ్రీజన్ అభియాన్' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ కే.జయ కుమార్, కేతురి వెంకటేష్, ఖాజాఫక్రుద్దిన్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాజేష్ కాశీపాక పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మంథని, అంతర్గం మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లాలోని ధర్మారం, రామగుండం మండలం అధ్యక్షులు, రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షులను పార్టీ శ్రేణుల మెజారిటీతో ప్రకటించారు. 'సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ' టీపీసీసీ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, ఎస్సి,బీసీ సంఘాల నాయకులు, మాజీ ఎంపిపి, జడ్పీటీసీ, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పోరేటర్లు,భారీ సంఖ్యలో పాల్గొని అభిప్రాయాలను వ్యక్తపరిచారు.





# కరీంనగర్ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- విద్యార్థుల ప్రవర్తనను నిత్యం గమనించాలి..
- నశా ముక్త్ భారత్ అభియాన్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ పమేలా సత్పతి..




## డీసీసీ అధ్యక్ష పదవీకి నామినేషన్ వేసిన 'మక్కాన్'

**గోదావరిఖని, జనంసాక్షి :** ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ నాయకత్వంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సహకారంతో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవీకి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మాజీ కార్పొరేటర్లు, మాజీ జడ్పీటీసీలు,మాజీ ఎంపిటీసీలు, మాజీ సర్పంచులు, మండల, గ్రామస్థాయి ప్రముఖ నాయకులు, అనేక మంది కార్యకర్తలు భారీగా హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. నాయకులు మాట్లాడుతూ రాజ్‌ఠాకూర్ నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు.



## భూభారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనంసాక్షి):** వారం రోజులుగా భూభారతి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మహమ్మద్ నగర్, బిచ్కుంద, గాంధారి, లింగంపేట మండలాల తహసిల్దార్లతో సమావేశం నిర్వహించి భూభారతి పెండింగ్ దరఖాస్తుల ప్రగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఎదుర్కొంటున్న ప్రజల భూ సమస్యను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని



వాటిని క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించి సంబంధిత రైతులకు న్యాయం చేయవలసిన బాధ్యత అధికారుల పైన ఉన్నదని అన్నారు. వెంటనే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మీ మండలాల్లో ఉన్న భూభారతి దరఖాస్తులను యుద్ధ ప్రాతి పదికన వారం రోజుల్లోగా పరిష్కరించాలని తహసిల్దార్లను ఆదేశించారు. భూభారతి దరఖాస్తుల పరిష్కారం త్వరగా జరిగేలా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ మరియు సంబంధిత ఆర్డీవోలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## బాకీ కార్డులు విడుదల చేసిన బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు



**ముస్తాబాద్ అక్టోబర్ 14 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో. ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలోబాకీ కార్డులు విడుదల చేశారు ఈ సందర్భంగా కల్వకుంట్ల గోపాల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో ప్రజలను నమ్మించి మోసం చేసింది. ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ అభివృద్ధి చేసింది మండలంలో యురియ కొడత వలన రైతుల కొంతమంది యురియ వేయలేక ఇబ్బందులకు గురయ్యారు. చెప్పులు ఆధార్ కార్డులు లైన్లో పెట్టి సొమ్మసిలారు. వడ్లు కొనుగోలు కేంద్రాలు శుభ్రం చేయకుండానే తూతూ మంత్రంగా ప్రారంభించారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి తడిసి ధాన్యం పట్టించుకునే వారే లేరు. సన్నం అడ్లకు బోనస్ లేదు. రైతు భరోసా లేదు. విద్యార్థులకు స్కూటీ లేదు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగులు లేవు. విద్య భరోసా కార్డు లేదు. మహిళలకు 2500 పూర్తికాలేవికలాంగులకు పెన్షన్ రాలే. వృద్ధులకు పింఛన్ రాలే. షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి ఆడబిడ్డల పెళ్లిలకు తులం బంగారం లేదు. 420 మాటలు చెప్పి నమ్మించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు,మాజీ ఎంపీపీ చైర్మన్లు అక్కరాజు శ్రీనివాస్ ,శీలం జానాభాయి, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా,మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు,గూడూరి భరత్, యూత్ అధ్యక్షుడు శీలం స్వామి కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్,మహిళా నాయకురాళ్లు, డబ్బేడ రేణుక, కుర్ర సావిత్రి, స్వర్ణ లత, కొమ్మెట రాజమల్లు, డబ్బేడ రాజు, కోడె శ్రీనివాస్, దొరగొళ్ల బాలయ్య,పడిగే ఆంజనేయులు, ప్యాక్స్ డైరెక్టర్ గన్నే నర్సింలు, చెక్కపల్లి రాజు,శ్రీనివాస్, పూస బాలయ్య,వంగూరి దిలీప్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు నారాయనోజ్ సతీష్, రేపాక బాల్ నర్స్, నర్సింలు అనిల్, నరేష్,పొట్లపల్లి కిషన్ పాల్గొన్నారు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కెడిసిసిలో సౌభాగ్య ఎఫ్డి చేయండి అత్యధిక వడ్డీ పొందండి

**కేడీసీసీ డిజిఎం వై బ్రహ్మానంద రావు**



**(జనం సాక్షి):రామగిరి**
రామగిరి మండలంలోని ఆదివారంపేట, రాజాపూర్, బేగంపేట గ్రామలలో మంగళవారం ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ కేడీసీసీ బ్యాంకు అధికారులు ఇంటింటా క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు డిజిఎం బ్రహ్మానందరావు మాట్లాడుతూ, కేడీసీసీ బ్యాంకులో డిపాజిట్ చేస్తే ఇతర బ్యాంకుల కంటే అధిక వడ్డీ వస్తుందని, అలాగే సౌభాగ్య ఫిక్స్ డిపాజిట్ పథకం 333 రోజులు కనుక ఎఫ్డి చేసుకుంటే సాధారణ వడ్డీ 8 శాతం అదే విధంగా సీనియర్ సిటిజన్స్ కు, మహిళలకు 8.50% వడ్డీ ఇస్తున్నామని వారు తెలిపారు. అదేవిధంగా ఏడు రోజుల నుండి 30 రోజుల వరకు నాలుగు శాతం సీనియర్ సిటిజన్స్ కు, మహిళలకు 4.50% అలాగే 31 రోజుల నుండి 90 రోజుల వరకు 5.50% అలాగే సీనియర్ సిటిజన్స్ కు, మహిళలకు ఐదు శాతం వడ్డీ ఇస్తున్నామని అదేవిధంగా 91 రోజుల నుండి 179 రోజుల వరకు 5.50% అలాగే సీనియర్ సిటిజన్స్ కు, మహిళలకు ఆరు శాతం వడ్డి ఇస్తున్నామని అదేవిధంగా 180 రోజుల నుండి ఒక సంవత్సరం లోపు 6.75% అలాగే సీనియర్ సిటిజన్స్ కు, మహిళలకు 8.10% వడ్డీ ఇస్తున్నామని అలాగే ఒక సంవత్సరం నుండి మూడు సంవత్సరాల వరకు 7.60% అలాగే సీనియర్ సిటిజన్స్ కు మహిళలకు అయితే ఎనిమిది పాయింట్ 8. 10% ఇస్తున్నామని మొత్తం స్థూలంగా మూడు సంవత్సరాల నుండి ఎఫ్ డి చేసుకున్న వారికి 7. 25% 7.75% వడ్డీ వస్తుందని తెలిపారు. అలాగే బంగారు ఆభరణాలపై మా బ్యాంకులోని అన్ని శాఖల ద్వారా ప్రతి గ్రాముకు 7 వేల రూపాయల చొప్పున గరిష్టంగా 25 లక్షల వరకు కేవలం 15 నిమిషాలలో ఒక సంవత్సర కాలపరమితి రుణం మంజూరు చేయబడునని అన్నారు. అదేవిధంగా నగదు డిపాజిట్లపై ఎలాంటి హ్యాండ్లింగ్ చార్జెస్ ఉండవని, ఉచిత అకౌంట్ స్టేట్మెంట్ సదుపాయం ఉన్నదని తెలిపారు. అలాగే మూడు నెలల డిపాజిట్ ఆర్ డి సదుపాయం కలదన్నారు. డిపాజిట్ల పై ఐదు లక్షల వరకు డిఐసిజిసి ఇన్సూరెన్స్ భద్రత ఉన్నదని మరిన్ని వివరాలకు సెంటినరీ కాలనీ కేడీసీసీ బ్రాంచ్ ఈ నెంబర్లో 9121014904 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలోఏజీఎంలు ఎల్ రాజశేఖర్, మహేష్, జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ జి హనుమంతరావు, జిల్లా జనరల్ సెక్రెటరీ టి రాజు, కెడిసిసి బ్యాంకు సిఎన్ సి బ్రాంచ్ మేనేజర్ ఎల్ గాంధీ నాయక్, అసిస్టెంట్ మేనేజర్ జి సాగర్, ఫీల్డ్ ఆఫీసర్ ఎం దిలీప్ కుమార్ సిబ్బంది ఎస్ శ్రీనివాస్, పి గురుమూర్తి, ఎఫ్ ఎల్ సి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది గుండెపోటుతో మృతి



**గాంధారి వార్త అక్టోబర్ 14 జనం సాక్షి** మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామ పట్టణానికి చెందిన సామల సుధీర్ తండ్రి శేఖర్, తల్లి శారద, (31) న్యాయవాది ఆకస్మితంగా గుండెపోటుతో మరణించాడు. ఉదయం నిద్ర లేవగానే బ్రష్ చేసుకుంటూ అక్కడికక్కడే కింద పడిపోవడంతో హుటాహుటిన అతన్ని ఓ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు. సుధీర్ తన న్యాయవాద చదువును ముగించుకొని మండల కేంద్రంలో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటూ న్యాయ పరంగా గ్రామస్తులకు పలు సూచనలు చేస్తూ అందరికి చేదోడు వాదోడుగా ఉండేవాడని గ్రామస్తులు చర్చించు కుంటున్నారు. అతని భార్య మానస, ఆరు నెలల బాబు ఉన్నారు. ఈ యువ న్యాయవాది మృతితో గ్రామాల్లో విషాదశాయలు అలుముకు న్నాయి. మృత్యునికి గ్రామస్తులు, న్యాయవాదులు, కుల పెద్దలు, సంఘ సభ్యులు, తోటి మిత్రులు, అందరూ పాల్గొని ఘనంగా అంతక్రియలు నిర్వహించారు.

## భార్య గొంతు కోసి హతమార్చిన భర్త



**ఆర్మూర్, అక్టోబర్ 14 ( జనం సాక్షి):**భార్య గొంతు కోసి భర్త దారుణంగా హతమార్చిన ఘటన ఆర్మూరు పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలోని కలకలం రేపింది.స్థానికుల వివరాల ప్రకారం.. భార్య వద్ల మమత%ఎబజ% వేరొకరితో అక్రమ సంబంధం ఉందనే నెపంతో మధ్యాహ్నం ఇంటికి చేరుకుని భర్త జగదీష్ కత్తితో గొంతు కోసి హత్య చేశాడు.అనంతరం పోలీసుల ఎదుట హంతకుడు లొంగిపోయినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జిల్లా ఉపాధ్యక్షుడిని సన్మానించిన మాజీ ఎంపీపీ



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14,(జనం సాక్షి)** జగిత్యాల జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు ఎన్నికలు రెండు నెలల క్రితం జరగగా జిల్లా అధ్యక్షునిగా చీటీ శ్రీనివాస్ ఎన్నికై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాగా రెండు రోజుల క్రితం వారు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఇబ్రహీంపట్నం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న తిమ్మాపూర్ గ్రామానికి చెందిన లోక రమణారెడ్డిని తన కార్యవర్గంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవిని కట్టబెట్టారు. దీంతో మంగళవారం ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ ఆయన నివాసంలో లోక రమణారెడ్డిని ఘనంగా సన్మానించారు. మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాస మురళి, దేశబోయిని మల్లేష్, రాజేశుని నారాయణ, రాజేషుని రాజ్ కుమార్, బోడ వెంకటేష్ సచిన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ వెళ్లాలంటే..అంతే సంగతులు



**గంభీరావుపేట అక్టోబర్ 14( జనం సాక్షి):**ప్రభుత్వం హాస్పిటల్ కు వెళ్లాలంటే అంతే సంగ తులు... దారి పూర్తిగా గుంతలుగా ఏర్పడి, బురదతో ఉండడంతో నడవలేని పరిస్థితి ఉన్నది , ముందుకు నడవాలంటే జారి పడాల్సిందే,,, అంటూ వివరాల్లోకి వెళ్తే గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు దారి పూర్తిగా బురదతో ఉండడంతో నడవడానికి ఇబ్బందికరంగా మారిందంటూ, పక్కన ఉన్నటువంటి ఆలుమగలు చెరువు పూర్తిస్థాయి నీటిమట్టంతో ఉండడంతో ఆ నీరు కట్ట పక్కన ఉన్నటువంటి సీసీ రోడ్డుపై నీరు వస్తుందని దానివల్ల రోడ్డు పూర్తిగా బురదతో ఉండడంతో, అందులో నీరు ఊరడం వల్ల దోమలు ఎక్కువై మలేరియా,, వంటి వ్యాధులు వస్తున్నాయని, దీని పట్టించుకునే,, నాదుడే లేదంటూ,, ప్రభుత్వ ఆసుపత్రికి నడిచి వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారింది, దీన్ని నీరు రాకుండా రోడ్డు పక్కనకందకం తీసి నీరు ప్రవహించకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు,

## రాయికల్‌లో స్ట్రీట్ వెండర్లకు డిజిటల్ ఆన్‌బోర్డింగ్

### పోస్టాఫీస్ ఆధ్వర్యంలో స్కానర్‌ల పంపిణీ



**రాయికల్ అక్టోబర్ 14( జనం సాక్షి):**రాయికల్ పట్టణ కేంద్రంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్లకు డిజిటల్ ఆన్‌బోర్డింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోస్టాఫీస్ ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్లకు డిజిటల్ లావాదేవీల సౌలభ్యం కోసం స్కానర్‌లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ప్రధాన అతిథిగా పాల్గొని,డిజిటల్ పద్ధతులు అవలంబించడం వల్ల వ్యాపారంలో పారదర్శకతతో పాటు ఆర్థిక లావాదేవీలలో సౌకర్యం పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెప్మా టి.ఎం.సి శరణ్య, పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారిని కళ్యాణి,ఆర్పీలు,స్థానిక స్ట్రీట్ వెండర్లు పాల్గొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు పట్టణంలోని చిన్న వ్యాపారులకు డిజిటల్ యుగంలో అడుగుపెట్టే అవకాశాన్ని కల్పిస్తున్నాయని అధికారులు తెలిపారు.

## ముఖ్యమంత్రి ఆర్థిక సాయం



**ముస్తాబాద్ అక్టోబర్ 14 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన గ్రామ శాఖ అధ్యక్షుడు చాకలి బాబు, బొమ్మన అంజన్ రావు , 21 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు, మాజీ సర్పంచ్ ఎదులూరి కిషన్, బుర్ర సంతోష్ ,అంజయ్య అశోక్ వసంత్, సిద్దుల రవి, రాజయ్య, హరీష్ బాబు బాలకిషన్

# వరి పంట క్షేత్రాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో గల నాగారంలో వరి పంట పొలాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ క్షేత్ర పరిశీలన చేశారు. ఇట్టి క్షేత్ర పరిశీలనలో వరి పంటలో వివిధ రకాల తెగుళ్లను గుర్తించడం జరిగింది. వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు.. ముఖ్యంగా ఈ తెగులు వర్షాలు పడుతున్న సమయంలో అధికంగా కనిపించడం జరుగుతుంది, ఈ యొక్క బ్యాక్టీరియాకు నీటి ద్వారా వ్యాప్తి చెంది గుణం ఉండడం వలన ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు దీని యొక్క ఉధృతి కొనసాగుతుంది, వరి మొక్కను గనుక గమనించినట్లయితే ఆకు పైభాగం అంచుల నుండి ఎండిన వరిగడ్డి మాదిరిగా ఎండిపోవడం గమనించవచ్చు. ఈ తెగులు ఆశించినప్పుడు వరి పైరుకు తాత్కాలికంగా నత్రజని ఎరువులను వేయడం ఆపాలి. అదేవిధంగా నీటి తడులను నిలుపుదల చేయాలి. మార్కెట్లో అందుబాటులో ఉన్నటువంటి ప్లాంటోమైసిన్ లేక స్ట్రెప్టో మైసిన్ సల్ఫేట్ వంటి మందులను పిచికారి చేయాలి. వరిలో పాము పొడ తెగులు.. ఈ తెగులు ఆశించినటువంటి వరి మొక్క యొక్క దుంపను గనుక గమనించినట్లయితే దుంప పైన పొడలు పొడలు గోధుమ



రంగు నుంచి ముదురు గోధుమ రంగులో మచ్చలు ఏర్పడతాయి. ఇట్టి మచ్చలు ఏర్పడినటువంటి ఆకులు పసుపు రంగుకు మారడం జరుగుతుంది, దీని నివారణకు గాను హెక్సా కొనోజోల్ 5 శాతం ఎస్సీ 400 ఎంఎల్ ఒక ఎకరాకు పిచికారి చేయాలని రైతులకు వ్యవసాయ అధికారి రామకృష్ణ సూచించారు.

## పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ ఇన్వెస్టిచర్ వేడుకలు



**కరీంనగర్, అక్టోబర్ 14 (జనంసాక్షి):**స్థానిక మంకమ్మ తోట లోని పారమిత ఉన్నత పాఠశాలలో స్కౌట్స్, గైడ్స్ ఇన్వెస్టిచర్ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నూతన స్కౌట్స్ అండ్ గైడ్స్ లకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ , భాలాజీ, కవిత లు స్కౌట్ , గైడ్స్ లకు స్కార్ఫ్, బ్యాడ్జను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ, సమాజ సేవ కొరకు "సిద్ధంగా ఉంటాము" అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుందని ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ , రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ, విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద రావు నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ కవిత, సమన్వయకర్తలు, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ జిలాని లు పాల్గొన్నారు.

## మిలీనియం 1999బి2000 ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు స్టీల్ గ్లాస్ లు వితరణ



**గంభీరావుపేట అక్టోబరు 14 (జనం సాక్షి ):**గం భీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో మిలీనియం (1999- 2000) పదవ తరగతి, బ్యాచ్ వారు, మంగళవారం రోజుగంభీ రావుపేట్ లోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి విద్యార్థినీలకు, మిలీనియం బ్యాచ్ వారుచదువు చెప్పిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు సత్కారం చేయడం జరిగింది.సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులము మా వంతు చిరు కానుకగా ఆరో తరగతి నుండి పదో తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు 14000 రూపాయలు విలువగల గ్లాసులను విద్యార్థినీ విద్యార్థులకు రాగి జావా సేవించడం కోసం 560 స్టీల్ గ్లాస్ లు స్థానిక ప్రధాన ఉపాధ్యా యులు మా మిలీనియం సభ్యుల చేతుల స్టీల్ క్లాసులు మీదుగా అందించటం జరిగింది. ఈకార్యక్రమంలో మిలీనియం తరపున చిట్టంపల్లి. రాజు . చల్ల. రాజు , గరిగంటి. సతీష్, సాంబారీ.లక్ష్మీనారాయణ, చేపూరి.బాలకృష్ణ మరియు మిలీనియం సభ్యులు పాల్గొన్నారు

## విద్యుత్ శాఖ అధికారుల పొలం బాట



**ఆర్మూర్,అక్టోబర్ 14 (జనంసాక్షి):**వ్యవసాయ క్షేత్రాలలో విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ డీఈఅల్జాపూర్ రమేష్ అన్నారు.పెర్కిట్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలంబాట కార్యక్రమంలో భాగంగా ఆర్మూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను మంగళవారం పర్యటించారు.వర్షాకాలంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు.రైతులు పలు సమస్యలుదృష్టికి తీసుకురాగా మరమ్మత్తులు చేయిస్తామని చెప్పారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం,అత్యవసర పరిస్థితి ఎదురైన టోల్ ఫ్రీ నెంబర్ 1912 వినియోగించు కోవాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ వి.శ్రీనివాస్,ఏఈ జి.మౌనిక,సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## క్రీడ స్ఫూర్తిని ప్రదర్శించిన నలంద హై స్కూల్



**ఆర్మూర్,అక్టోబర్ 14(జనంసాక్షి):**అర్బన్ మండల స్థాయి క్రీడలలో జరిగిన మార్చి ఫాస్ట్ పోటీలో నలంద హైస్కూల్ విద్యార్థులు రెండవ బహుమతిని కైవసం చేసుకున్నారు.ఆదర్శవంతమైన క్రమశిక్షణ, సమకాలీకరణ,క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపొందారు. ఈ సందర్భంగాపాఠశాల యాజమాన్యం,సిబ్బంది విద్యార్థుల అత్యుత్తమ ప్రదర్శనకు అభినందనలు తెలిపారు. అంకితభావంతో కూడిన శిక్షణ,మార్గ దర్శకత్వం కోసం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాన్ని అభినందించారు. విద్యార్థుల విజయం పట్ల యాజమాన్యం గర్వంగా ఉందని,భవిష్యత్తులో మరిన్నిక్రీడలపోటీల్లోరాణించాలని ప్రసాద్ అభినందించారు.

## ఖరీఫ్ సీజన్ సన్న వడ్లకు బోనస్ చెల్లించేనా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**ముత్తారం అక్టోబర్ 14(జనంసాక్షి)** అన్నదాతలకు ఈ ఖరీఫ్ సీజన్లో సన్న వడ్లకు బోనస్ డబ్బులు ప్రభుత్వం ఇస్తుందా లేదా అని బిఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రశ్నించారు మండల కేంద్రంలో టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్రావు మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూరాకుల ఓదెలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులు పండించిన సన్న రకం వరి ధాన్యానికి మద్దతుతో పాటు క్వింటాల్ కు బోనస్ 500 రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతులను నట్టేట ముంచారని అన్నారు. మండలంలో సగం మంది రైతులకు బోనస్ డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదని ఈసారైనా రైతులకు చెల్లిస్తారా లేదా అని రైతులు ఆందోళన చెందుతున్నారని, సన్న రకానికి మద్దతు ధరతో పాటు బోనస్ డబ్బులు వస్తాయనే ఆశతో కష్ట నష్టాలకు తట్టుకొని 90 శాతం రైతులు సన్న రకం వరి ధాన్యాన్ని ప%శీ%డిస్తున్నారనీ అన్నారు. గ్రామాలలో ప్రస్తుతం పంటలు కోతలకు రావడంతో ప్రభుత్వం నుండి అన్నదాతలకు ఎలాంటి ప్రకటన రాకపోవడంతో రైతులు ఈసారి సన్న రకానికి బోనస్ డబ్బులు ఇస్తారా ఇవ్వరని సందిగ్ధం నెలకొందని వారు ఆరోపించారు.సన్న రకం ధాన్యాన్ని పండించిన వారికి మద్దతుతో పాటు ఇచ్చిన హామీ ప్రకారం గతంలో బోనస్ డబ్బులు రానివారికి ఈ ఖరీఫ్ సీజన్లో సన్న రకం పండించే వారికి బోనస్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు



## సింగరేణి కాలువ తవ్వకం తో పంట నష్టం బాధిత రైతు ఉడుత అశోక్ ఆవేదన



**జనం సాక్షి రామగిరి :** సింగరేణి కాలువ తవ్వకం తో ఒక రైతు పంటకు నష్టం వాటిల్లింది. లద్నాపూర్ భూనిర్వాసితులకు రత్నాపూర్ గ్రామ శివారులో ఇంటి స్థలాలు ఇచ్చారు. రాంనగర్, రత్నాపూర్ పాత ప్లాట్లు, పన్నూరు నుంచి వచ్చే వరద నీరు వెళ్లిపోవడానికి రత్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వరకు భూసేకరణ చేశారు. ఇందులో నుంచి భారీ మట్టి కాలువ తవ్వించారు. సిమెంట్ కాలువ నిర్మించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు అది కాస్తా కూలిపోతుంది. ఇదే క్రమంలో ఈ కాలువకు గండి పడి పక్కనే ఉన్న ఉడుత అశోక్ పొలంలోకి వరద నీరు మరలి పంట నష్టం జరిగింది. దీంతో ఆయన పంటకు నష్టం వాటిల్లింది. ఈ విషయంపై స్థానిక జీఎం కు ఆగస్టు నెలలో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని రైతు ఉడుత అశోక్ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సింగరేణి అధికారులు స్పందించి రైతుకు జరిగిన పంట నష్టం పై విచారణ జరిపి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ అధ్యక్షుడు



**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని విట్టల్ వాడి గ్రామానికి చెందిన బీజేపీ మోర్చా గ్రామ అధ్యక్షులు మారుతి మంగళవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు మారుతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, మల్లప్ప పటేల్, సంతోష్ దేశాయ్, బస్వరాజ్ దేశాయ్, మొగుల గౌడ్, శంకర్ పటేల్ దిగంబర్, తదితరులు ఉన్నారు.

## అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా నుండి బృందం ఆకస్మాత్తుగా సర్వే

**గంభీరావుపేట అక్టోబర్ 14 (జనం సాక్షి ):**గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మినిస్ట్రేషన్ స్టాప్ కాలేజ్ ఇండియా బృందం అకస్మాత్తుగా సర్వే నిర్వహించారు, ఆస్పత్రి పరిసరాలు, వసతులు, తెలుసుకొని సర్వే నిర్వహించారు ఈ కార్యక్రమంలో తో పాటు డాక్టర్ సందేశ్ బృందం పాటుహాస్పిటల్ సూపరింటెంట్,డాక్టర్ సుజన్, ఆర్ఎంవో, సింధుజ,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డి నియోజకవర్గం నుండి డిసిసి అధ్యక్షునిగా తిరిగి కైలాస్ శ్రీనివాసరావును ఎన్నిక చేయాలని ఏకగ్రీవంగా తీర్మాణం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనం సాక్షి)**
సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీనిప్రక్షాళన చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక కోసం కామారెడ్డి నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం కామారెడ్డి పట్టణ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. అధ్యక్ష పదవి కోరుకునే వారి ద్వారా దరఖాస్తులకు ఆహ్వానించారు. ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు, నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు గ్రామ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాన్ని స్వీకరించారు. మండల అధ్యక్షులు ,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ అధ్యక్షులు ఏకగ్రీవంగా కైలాస్ శ్రీనివాస్ రావు పేరును తీర్మానం చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన కైలా శ్రీనివాసరావు కు తిరిగి నియమించాలని నియోజకవర్గం మొత్తం కోరింది. కైలాస్ శ్రీనివాసరావు ను మార్చాలని నిర్ణయిస్తే ప్రభుత్వం ఏదైనా మంచి అవకాశం కల్పించిన తర్వాతే ఆయనను మారుస్తాం సంఘటన్ సృజన్ అభియాన్ దేశవ్యాప్త కార్యక్రమం ఇది పార్టీని పటిష్టం చేయడానికి పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడానికి దేశవ్యాప్తంగా యువత, మహిళలు,అన్నగారిన వర్గాల గొంతుక వినిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,కాంగ్రెస్ ప్రజల కోసం పోరాడుతుందని చెప్పారు. ఏఐసిసి అబ్జర్వర్ రాజ్ పాల్ కరోల మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కులం, మతం సంబంధం లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అందరినీ కలుపుకుని పోతుందని ఆయన చెప్పారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గము తాలూకా, మునిసిపాలిటీ మరియు మునిసిపల్ వార్డులను సందర్శించి, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో సంప్రదించి, కొత్త స్థానిక నాయకులను నియమిస్తారు. యువకులు, విద్యావంతులు మరియు సైద్ధాంతిక నిబద్ధత కలిగిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది అది ఒక్కరి అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుంటాం మాపర్యటన తర్వాత,నియామకాలను ఖరారు చేయడానికి రాష్ట్ర నాయకత్వానికి నివేదికలు సమర్పించబడతాయి. రాజ్యాంగ విలువలు, రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీనాలుగు నియోజకవర్గాల అభిప్రాయాలు తీసుకుని మరియు ఎవరైనా అధ్యక్ష పదవి కావాలనుకునే వారు తమ దరఖాస్తులను సమర్పించాలి కోరుతాం అందరూ పాతవారినే కోరుకుంటే తిరిగి ఆయనని ఎన్నుకునే అవకాశం కూడా





ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఇలియాస్, చంద్రకాంత్ రెడ్డి,జిల్లాలోని పలు మండలాధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘుల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# దేశంలో ఎక్కడైన అత్యవసర సేవలందించాలి

## ఎన్‌డీఆర్‌ఎఫ్‌కు డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్లు సూచన

**యైటింక్లయిన్ కాలని అక్టోబర్ 14 (జనంసాక్షి) :**
దేశములో ఎక్కడైన అత్యవస పరిస్థితుల్లో సేవలందించాలని ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందికి సంస్థ డైరెక్టర్ (పీపీ) కే. వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం ఆర్జీ-2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌లో గత కొన్ని రోజులుగా సిబ్బంది శిక్షణ పొందుతున్న వారిని కలుసుకుని మాట్లాడారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ సభ్యులు ముందు వరుసలో ఉంటున్నారని, ఈ రెస్క్యూ శిక్షణలో ఇంకా అనేక మెలుకువలు నేర్చుకోవాలని సూచించారు. దేశ రక్షణ కోసం మరికొంత మందికి ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందికి శిక్షణనిచ్చుటకు సింగరేణి రెస్క్యూ సిద్దమన్నారు. అలాగే నాగపూర్‌లో జరిగే 54వ ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలకు శిక్షణ పొందుతున్న రెండు జట్లను, ఒక మహిళా జట్టును పరిచయం చేసుకుని మాట్లాడారు. శిక్షణలో మెలకువలు నేర్చుకుని అత్యంత ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా పోటీల్లో సింగరేణి మూడు జట్లు మంచి ప్రదర్శన కనబరిచి సంస్థకు అత్యధిక బహుమతులను సాధించాలని తెలిపారు. ఈ సమావేశంలో జీఎం రెస్క్యూ కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సూపరిండెంటెండ్ జి. రాజేందర్ రెడ్డి, డా॥ ఇ. రాజేశ్వర్, ఇన్స్‌పెక్టర్లు ఎవన్ మూర్తి, ఎ. రాంమోహన్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఫంక్షన్ హాల్స్ అద్దె పెంపు సరికాదు

**○ఐఎన్‌టీయూసీ డివిజన్ ఉపాధ్యాక్షుడు శంకర్ నాయక్**
**○కార్మికులతో కలిసి పోతన కాలనీ కమ్యూనిటీ హాల్ పరిశీలన**
**○అద్దె పెంపును వెంటనే యాజమాన్యం తగ్గించాలి**

**యైటింక్లయిన్ కాలని అక్టోబర్ 14 (జనంసాక్షి) :**
సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఆర్జీ-2 ఏరియాలో ఏర్పాటుచేసిన కమ్యూనిటీ హాల్స్ అద్దెను విపరీతంగా పెంచడం సరికాదని ఆర్జీ-2 వైస్ ప్రసిడెంట్ బీ. శంకర్ నాయక్ మండిపడ్డారు. మంగళవారం ఆర్జీ-2 ఏరియాలోని పోతన కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను కార్మికులతో కలిసి ఆయన సందర్శించి, అక్కడ పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం చేసే కార్యక్రమాల్లో కూడా లాభాలు ఆశించడం దారుణమన్నారు. ఈ అద్దె పెంపు అనేది మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా కార్మికుల పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రింబవళ్లు అహర్నిశలు శ్రమిస్తున్నప్పటికీ ఆదాయ పన్ను పేరుతో నిలువు దోపిడీకి గురవుతున్న ఈ క్రమంలో ఈ విధమైన ఆర్థిక భారం మోపి కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం సహించరానిదన్నారు. తక్షణమే సింగరేణి చైర్మన్ బలరాం స్థానిక ఏరియా అధికారులతో మాట్లాడి నామినల్ రెంటు కింద కార్మికుల అవసరాలకు ఉపయోగపడే విధంగా అద్దెను నిర్ణయించాలన్నారు. ఈ విషయమై అవసరమైతే ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి అద్దె పెంపును తగ్గించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాలిగామ మల్లేష్, బ్రాంచ్ సెక్రెటరీ తోకల సమ్మయ్య, వాసాల అశోక్, ఇట్ల శ్రీనివాస్, ఆవుల లక్ష్మణ్, పోచంపల్లి మధు, గట్ల తిరుపతిరెడ్డి, రాసకట్ల సదానందం, రాజేందర్, ఒసాక రాజకుమార్, మేడ మహేందర్, రాజకుమార్, శీను, సారది, తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీలు నల్లచట్టాలను తీసుకస్తోంది

## హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్



యైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 14 (జనంసాక్షి) : గుర్తింపు ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీలు సంస్థలో ఎక్కడ లేనటువంటి నల్లచట్టాలను తీసుకస్తోందని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ ఆరోపించారు.
మంగళవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో ఓసీపీల్లో జనరల్ అసిస్టెంట్ క్యాటగిరి-1 సర్క్యులర్ విడుదల చేసిందని, దానిని వెంటనే రద్దు చేయాలన్నారు. దీనిలో గుర్తింపు సంఘం లేకుండా ఏ సర్క్యులర్ వారికి తెలియకుండా ఉండదన్నారు. ఇలాంటి సంఘాలు నల్లచట్టాల తీసుకోస్తూ కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. క్యాటగిరి-5 ఉన్న కార్మికుడిని క్యాటగిరి-1 కు మార్చడం చాలా అన్యాయమన్నారు. అదే అండర్ మేనేజర్ స్థాయి నుండి కింది స్థాయికి దింపిస్తారా అని ప్రశ్నించారు. అలాగే ఇన్సెంటివ్, పీఎల్ఆర్ బోనస్ కార్మికుల ఖాతాల్లో కాకుండా చెక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల కష్టార్జిత సొమ్మును కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టకుండా సింగరేణి యాజమాన్యం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఖర్చు చేయడం అన్యాయమన్నారు. కార్మికు కుటుంబాల శుభకార్యాయాల కోసం నిర్మించిన సింగరేణి కమ్యూనిటీ హల్స్ అద్దెను 25వేలకు పైగా పెంచడం అన్యాయమన్నారు. వెంటనే పాత పద్దతిలో కమ్యూనిటీ హాల్ అద్దెను ఉంచాలన్నారు. ఇటివల ఓసీపీ-3 లో జరిగిన ప్రమాదంలో ఏ ఒక్క అధికారిపై చర్యలు తీసుకోలేదని, దానికి బాధ్యులైన వారిని సస్పెండ్ చేయాలన్నారు. 40 క్వార్టర్లను అక్రమించుకుని గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాలు బేరసారాలు కుదుర్చుకుని పైరవీలు చేస్తున్నారన్నారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా రాగానే మెడికల్ బోర్డు ఆగిపోయిందన్నారు. ఆర్జీ-2 ఏరియాలో కార్మిక సమస్యలు అనేకం ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆనంతరం సీఐటీయూ నుండి హెచ్‌ఎంఎస్‌లోకి వచ్చిన తాళ్ల సంపత్‌ను యూనియన్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ విలేకరుల సమావేశంలో డివిజన్ ఉపాధ్యాక్షుడు దావు రమేష్, తిప్పారపు సారయ్య, కటూకురి రత్నాకర్ రెడ్డి, నర్సయ్య, అఖీల్‌పాషా, రవి, ఏనుగు సుమంత్‌రెడ్డి, రవికుమార్, సందీప్, తాళ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# టిటిఐ భవనాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలోని ఎన్‌హెచ్-44 పక్కన ఉన్న ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ భవనాన్ని మంగళవారం జిల్లా పోలీస్ అధికారి యం. రాజేష్ చంద్ర,సందర్శించారు. ఈ సందర్శనలో జిల్లా ఎస్పీ గారితో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ భవనాన్ని డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం, మైనర్ డ్రైవింగ్ చేసిన వారికి అవగాహన కల్పించడం, అలాగే ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌గా ఉపయోగించ బోతున్నాం. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచే దిశగా ఈ సెంటర్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది అని తెలిపారు.అదేవిధంగా ట్రాఫిక్ నియమాలపై శిక్షణ ఇవ్వడం, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలు ఈ సెంటర్ ద్వారా నిర్వహించబడతాయని ఎస్పీ పేర్కొన్నారు.సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలంటూ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ కు జిల్లా ఎస్పీ సూచనలు జారీ చేశారు.జిల్లా ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ గారు ప్రజలను విజ్ఞప్తి చేశారు.







## మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ కి ప్రొజెక్టర్ విరాళం

**మేడిపల్లి, అక్టోబర్ 14(జనంసాక్షి):**
మేడిపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు డిజిటల్ బోధనా సౌకర్యం కోసం వల్లంపల్లి తాజా మాజీ సర్పంచ్ వెల్మ సమత నవీన్ రెడ్డి గారు మన ఊరు ఫౌండేషన్ - వల్లంపల్లి ఆధ్వర్యంలో 32,000 రూపాయల విలువ గల ప్రొజెక్టర్ విరాళంగా ఇవ్వడం జరిగింది. నేటి ఆధునిక కాలంలో నిత్యం మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి డిజిటల్ మాధ్యమం తోడ్పడుతుందని, కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా పాఠ్యాంశాల బోధనకు ఇది ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు గారు మరియు ఉపాధ్యాయ బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు కాలేజీ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మార్గం నర్సారెడ్డి గారు, చేపూరి నాగరాజు, పుల్లూరి దేవయ్య గారు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేడ్కర్ బౌద్ధ దమ్మ దీక్ష మహోత్సవం..

**గోదావరిఖని, జనంసాక్షి :**



బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ బౌద్ధ దమ్మ దీక్ష స్వీకరించి 70 సంవత్సరాలు గడిచిన సందర్భంగా గోదావరిఖని పట్టణంలో ఘనంగా అంబేడ్కర్ బుద్ధ దమ్మ దీక్ష మహోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు.ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేడ్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని అంబేడ్కర్ ట్రస్ట్ భవన్‌లో గౌతమ బుద్ధుడు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు,జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. గౌతమ బుద్ధుడు ఏర్పాటు చేసిన బౌద్ధ మతాన్ని సామ్రాట్, అశోక చక్రవర్తి ఆచరించడం బాబాసాహెబ్ అంబేడ్కర్ కొనసాగింపు వరకు వివరించారు.ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్ ఆకునూరి బాలఅంకుష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గద్దల శశిభూషణ్, ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సీఈవో మిట్టపల్లి రాజేందర్‌కుమార్, బహుజన సాహిత్య కాలనీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాదే వెంకటేశం, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మేకల సురేష్, తిరుపతి, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ నాయకులు పానుగంటి రాజలింగం, రామగిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# తేజాస్ జూనియర్ కాలేజీలో జిల్లా స్థాయి ఆటల పోటీలు

### తేజాస్ జూనియర్ కళాశాల చైర్మన్ సిహెచ్. సతీష్ రావు

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లాలోని తేజాస్ జూనియర్ కాలేజీలో 69వ, ఎస్ జిఎఫ్ ఐ ఆధ్వర్యంలో జరగబోయే జిల్లాస్థాయి ఆటల పోటీలు ఈనెల 15, 16 తేదీ లలో జరుగనున్నాయని తేజాస్ జూనియర్ కళాశాల చైర్మన్ సిహెచ్. సతీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ సతీష్ రావు మాట్లాడుతూ... ఈ నెల 15, 16 తేదీ లలో అండర్ -14 ఖోఖో 15 తేదీన, అలాగే అండర్-17 క్రికెట్ సెలక్షన్ 16 వ తేదీన తేజస్ జూనియర్ కళాశాల లో జరుగనున్నాయని తెలిపారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని ఆసక్తి గల బాల, బాలికలు ఈ పోటీలో పాల్గొనవచ్చునని కళాశాల చైర్మన్ సతీశ్ రావు తెలిపారు.

## జర్నలిస్టులపై దురుసుగా ప్రవర్తించిన కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలి

**- ఆర్మూర్,నవనాథపురం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సిఐకి వినతి**



**ఆర్మూర్,అక్టోబర్ 14 (జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణానికి చెందిన జర్నలిస్టులపై పోలీస్ కానిస్టేబుళు ్ళ,సిబ్బంది వైఖరి మార్చుకునే విధంగాసీఐ సత్యనారాయణ గౌడ్ చర్యలు తీసుకోవాలని కోరారు.పోలీస్ సిబ్బంది దినేష్,అశోక్ జర్నలిస్టుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ అవహేళన చేస్తున్నారని కావాలని ప్రెస్ క్లబ్ సభ్యుల వాహనాలకు జరిమానాలు వేస్తున్నారని,పద్ధతి మార్చుకోకుంటే ఆందోళన చేపడతామని జర్నలిస్ట్ సంఘాల నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చౌల్ సందీప్,నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ పార్దెం,ఆర్మూరు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు పద్మారావు, సీనియర్ జర్నలిస్టులు సాత్పూతే శ్రీనివాస్,రాజేశ్వర్ గౌడ్,పుట్టి మురళి,నరేందర్ మనోహర్,క్రాంతి కుమార్,చరణ్ గౌడ్,మహిపాల్, గణేష్,సురేందర్ గౌడ్,గణేష్ గౌడ్,అరుణ్,చిరంజీవి, సురేష్, సురేష్ బాబు,అశోక్, చేతన్,కిరణ్, ఈ దినేష్, యఫై,రితీష్,రాకేష్, వెంకటేష్ గుప్తా, తదితరులు ఉన్నారు.

## డీజీపీ శివధర్‌రెడ్డిని కలిసి కోలేటి దామోదర్..

గోదావరిఖని, జనంసాక్షి :



హైదరాబాదులోని పోలీస్ హెడ్ క్వార్టర్‌లో శివధర్‌రెడ్డి ఇటీవల తెలంగాణ రాష్ట్రానికి నూతన డీజీపీగా నియమితులయ్యారు. డీజీపీగా నియమించబడ్డ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ (పూర్వపు) కోలేటి దామోదర్ కలిశారు.ఈ సందర్భంగా కోలేటి దామోదర్ డీజీపీ శివధర్ రెడ్డికి పూలమొక్కను అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# కుట్టు శిక్షణ.. భవితకు నిచ్చెన..

### పేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన హెల్త్ ఫౌండేషన్ చైర్మన్ డా.బి.ఎన్. రావు




కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి): డా.బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ సౌజన్యంతో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో పేద మహిళల కోసం ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం మూడవ బ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించారు. కరీంనగర్ నాక్ కేంద్రాల్లో ఒక్కో బ్యాచ్‌కు 15 మంది చొప్పున, నిరుపేద మహిళలను ఎంపిక చేసి శిక్షణకు చేర్చారు. ఈ శిక్షణా కార్యక్రమం ఒక నెల పాటు కొనసాగనుందని తెలిపారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ప్రామాణిక శిక్షణా సర్టిఫికేట్లు పంపిణీ చేయనున్నారని తెలిపారు. డా.బి.ఎన్. రావు మాట్లాడుతూ... ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళా శక్తిని మరింత ప్రోత్సహించడం మా ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్
సంస్థతో కలిసి రానున్న రోజుల్లో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంగాధర ప్రాంతంలో 20 మంది అనుభవజ్ఞులైన భవన నిర్మాణ కార్మికులకు శిక్షణను నిర్వహించారు. ఈ శిక్షణ వారి జీవన ప్రమాణాల్ని మెరుగుపరిచే దిశగా ఒక గొప్ప ముందడుగని నాకు అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ తెలిపారు.డా. బి.ఎన్. రావు హెల్త్ ఫౌండేషన్ అందిస్తున్న ఆర్థిక సహకారానికి, శిక్షణా కార్యక్రమాలకు నాకు అధికారులు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థికాభివృద్ధికి, స్వయం ఉపాధి అవకాశాల సృష్టికి, వృత్తి నైపుణ్యాల పెంపునకు గణనీయమైన దోహదం జరగనుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఝాన్సీ, డా. పొలస రామ్ కిరణ్ , గంగ , నాకు అసిస్టెంట్ డైరెక్టర్ జి. రమేష్ , నాకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచరామిలో అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డుకోవడం హేమైన చర్య

**- సీజేఐ గవాయి పై దాడి ప్రజాస్వామ్యానికే మచ్చ**

**- తెలంగాణ అంబేద్కర్ న్యువజన సంఘం రాష్ట్ర నేత మామిడిపల్లి బాపయ్య**



సుల్తానాబాద్,అక్టోబర్ 14(జనంసాక్షి) : మండలంలోని మంచరామి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ జండా గద్దెను ధ్వంసం చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ కింద కేసు నమోదు చేయాల్సింది పోయి, స్వయంగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయరాదని జీవో జారీ చేయడం సిగ్గుచేటని, భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సిజెఐ ఒక దళితుడైనందుననే ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న న్యాయవాది రాకేష్ కిషోర్ బూటుతో దాడి చేయడం ప్రజాస్వామ్యానికే మచ్చ అని వెంటనే నిందితుడు రాకేష్ కిషోర్ ను ఉరితీయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్,మామిడిపల్లి బాపయ్య, అంబేద్కర్ సంఘం సీనియర్ నేతలు సంకనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, బచ్చలి రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సీజేఐ గవాయిపై దాడికి నిరసనగా, మంచిరామి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అడ్డుకోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉత్తర ప్రదేశ్ గుజరాత్ బీహార్ వంటి రాష్ట్రాలలో ఇప్పటికే 57 వేల దళితులపై,దాడులు జరిగినట్లు వారు ఆరోపించారు. సమాజంలో దళితులు అత్యున్నత పదవులలో ఉంటే ఓర్వలేక బూటూ విసిరి దాడి చేయడం, హర్యాన రాష్ట్రంలో దళిత ఐపీఎస్ అధికారి పై అగ్రవర్ణ పై అధికారుల వేధింపులు భరించలేక చివరికి తన రివాల్వర్ తో ఆత్మహత్య చేసుకున్న దుర్మార్గపు సంఘటనలు అనేకం ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ విగ్రహాన్ని మంచరామి గ్రామంలో ఏర్పాటు చేసేందుకు జెండా గద్దె నిర్మాణం చేస్తే, మంచరామి గ్రామానికి చెందిన ఇతర కులాల వ్యక్తులు రాత్రికి రాత్రే జెండా గద్దెను ధ్వంసం చేయడం,అధికారులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ కింద కేసు నమోదు చేయలేదని, స్వయంగా జిల్లా కలెక్టరే అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయరాదని, అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయమని అంబేద్కర్ చెప్పాడా అంటూ హేళనగా మాట్లాడడం ఒక జిల్లా కలెక్టర్గా తగదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాల్సిన అధికారులే వారికి వత్తాసు పలుకుతూ, దళితులను అణిచివేస్తున్నారని, జిల్లా కలెక్టర్పై రాష్ట్ర చీఫ్ సెక్రటరీ సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఎస్సీ కమిషన్ నుండి సిఫార్సులు వచ్చిన కలెక్టర్ స్పందించకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు.వెంటనే వంచరామి గ్రామంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి మంజూరు చేయాలని, సీజే ఐ గవాయిపై బూటుతో దాడి చేసిన రాకేష్ కిషోర్ ను ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మామిడిపల్లి బాపయ్య, సంకెనపల్లి లక్ష్మణ్, న్యాతరి ప్రభాకర్, బచ్చలి రాజయ్య, చిలుక రాజేశం, రామస్వామి, శంకర్, రాజేశం, తిప్పారపు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## దేశీయ పర్యటకవేయం, జాతీయ గృహప్రయాణాలపై ఎన్ఎస్ఓ సర్వే

సుల్తానాబాద్,అక్టోబర్ 14(జనంసాక్షి) :
సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో జాతీయ గణాంక శాఖ పథకాల అమల్లో భాగంగ దేశీయ పర్యటకవేయం జాతీయ గృహప్రయాణాలపై మంగళవారం అధికారులు సర్వే నిర్వహించారు. దేశీయ పర్యాటక వ్యయం పై నిర్వహించే సర్వేతో పర్యటన వ్యయ సమాచారం ఆధారంగా వస్తువులు సేవలను కొలిచేందుకు సాటిలైట్ అకౌంట్ తెరిచి ట్రావెల్ టూరిజం డెవలప్మెంట్ ఇండెక్స్ రూపొందించి పర్యాటక మంత్రిత్వ శాఖకు అందిస్తామని అధికారులు తెలిపారు ఇక దేశంలో మొదటిసారి నిర్వహిస్తున్న జాతీయ గృహ ప్రయాణ సర్వేతో ప్రజా రవాణా వినియోగంపై పూర్తి సమాచారం లభించేలా ప్రజల ప్రయాణ ప్రవర్తన పై సమాచారం సేకరించి రైల్వే మంత్రిత్వ శాఖకు అనుగుణంగా మౌలిక సదుపాయాల ప్రణాళిక ప్రజా రవాణా వ్యవస్థ అభివృద్ధికై నిజమైన డెస్టినేషన్ మ్యాట్రిక్స్ ను రూపొందిస్తామని,సేకరించిన కుటుంబ సమాచారాన్ని ఎక్కడ బహిర్గతం చేయకుండా అభివృద్ధి ప్రణాళిక విధానం నిర్మాణానికి ఎన్ఎస్ఓ ఉపయోగిస్తారని, తప్పుడు సమాచారంతో ప్రభుత్వ పాలనలో తప్పిదాలకు దారితీస్తాయని కాబట్టి ప్రజలు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో, అదనపు తహసిల్దార్,రాకేష్, ఎంపీడీవో దివ్యదర్శనరావు, ఎంపీఎస్ఓ భవాని, గణాంక శాఖ అధికారులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, శ్రీనాథ్, రాజేందర్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఖాజా ముజాహిద్దీన్, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, కారోబార్ వెంకటేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ-1లో స్వచ్ఛ పక్వాడా..

గోదావరిఖని, జనంసాక్షి :
స్పెషల్ కంపైయిన్లో భాగంగా సింగరేణి ఆర్జీ-1 ఆధ్వర్యంలో 'స్వచ్ఛ పక్వాడ' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.గోదావరిఖని సీఎంపీఎఫ్ కార్యాలయం, ఐబి కాలనీ నుంచి పరిసర ప్రాంతాల్లో చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్జీ-1 ఎస్ఓటూ జీఎం కె.చంద్రశేఖర్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్-1 (రామగుండం) హరిపచౌరి, సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్-2 (రామగుండం) కె.గోవర్ధన్, ఇతర సింగరేణి అధికారులు పాల్గొన్నారు.పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.




## ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీకి ఎంపికైన దాసోహం ఆరాధ్య

**- అభినందించిన సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ షో రెడ్డి**

సుల్తానాబాద్,అక్టోబర్ 14(జనంసాక్షి) :
ఉమ్మడి జిల్లాస్థాయి చదరంగ పోటీలలో ఎంపికైన సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని దాసోహం ఆరాధ్య. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల 11న జరిగినటువంటి ఎస్ జి ఎఫ్ అండర్ 14, అండర్ 17 చదరంగ పోటీలలో జిల్లాలోని పలు మండలాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా అండర్ 14 విభాగంలో ప్రతిభ కనబరిచి రెండవ స్థానంలో సిల్వర్ మెడల్ పొంది, ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనందుకు విద్యార్థిని ఆరాధ్య ను పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కాసు షో రెడ్డి అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని, చదరంగం క్రీడతో విద్యార్థులకు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, పట్టుదల పెరిగి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్తారని అన్నారు.



# సీపీఆర్పై అవగాహన ప్రజల ప్రాణాలకు రక్షణ..



గోదావరిఖని, జనంసాక్షి :
రామగుండం నగరపాలక సంస్థ పరిధి అడ్డగుంటపల్లిలోని కాకతీయ జూనియర్ కాలేజీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ ఆధ్వర్యంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసుసిటేషన్) పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఆర్ చేసే విధానంపై డెమానిస్ట్రేషన్ చేసి చూపించారు.తదనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ ఆకస్మికంగా గుండె ఆగిపోయిన వ్యక్తిని గమనించిన వెంటనే శ్వాస కొనసాగుతున్నదా లేదా పరిశీలించాలన్నారు. వెంటనే 108కు సమాచారం ఇచ్చి సిపిఆర్ చేయడంతో గుండె ఆగిన వ్యక్తికి పునర్జీవనం కల్పించవచ్చన్నారు.ఇది సాధారణ పౌరులు కూడా నేర్చుకొని, అవసరమైన సమయంలో ప్రాణాలు కాపాడగలిగే విధంగా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఆర్.రాజమౌళి, డాక్టర్ బి.కిరణ్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, ఎన్సిడి సిబ్బంది ఏ.మధుసూదన్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.